మాజీ మంత్రి ఎర్రబెల్లితోనే అభివృద్ధి


దర్దేపల్లిలో హైమాస్ట్ లైట్‌ను ప్రారంభిస్తున్న మదార్

పాలకుర్తి రూరల్, ఫిబ్రవరి 16: ఎర్రబెల్లి దయాకర్‌రావు మంత్రిగా ఉన్నప్పుడే పాలకుర్తి నియోజకవర్గంలోని గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్ అన్నారు. మండలంలోని దర్దేపల్లిలో జడ్పీ కో ఆప్షన్ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్‌ను తహసీల్దార్, గ్రామ ప్రత్యేకాధికారి టీ వెంకటేశంతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. మదార్ మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇమ్మడి ప్రకాశ్, ఎంపీటీసీ మంద వీరలక్ష్మీసోమయ్య, పంచాయతీ కార్యదర్శి జయశ్రీ, కారోబార్ సిద్ధం భాస్కర్, బీఆర్ఎస్ నాయకుడు వనం లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

నీటి సమస్యను తీర్చిన జడ్పీటీసీ

లింగాలఘనపురం, ఫిబ్రవరి 16 : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ శ్మశానవాటికలో నెలకొన్న నీటి సమస్యను జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి పరిష్కరించారు. వివరాల్లోకి వెళ్తే.. స్థానిక ఎస్సీ కాలనీలో శ్మశాన వాటికను నిర్మించినా నీటి సమస్య ఉంది. దీనిపై కాలనీవాసులు జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి దృష్టికి తీసుకరాగా ఆయన సానుకూలంగా స్పందించారు. తన నిధుల నుంచి రూ. 1.50 లక్షలు కేటాయించారు. వాటితో బోరుబావిని తవ్వించడంతోపాటు విద్యుత్ మోటరును అమర్చారు. దీంతో కాలనీవాసులు జడ్పీటీసీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్యాట యాకయ్య, మోత్కుపల్లి ఆగయ్య, కుంటి రామచంద్రం, మేడె ఆనంద్, కుంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదువులో రాణించాలి

వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 16 : విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువులో రాణించాలని వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య అన్నారు. మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో శుక్రవారం పదో తరగతి విద్యార్థులతో నిర్వహించిన సమావేశానికి ప్రిన్సిపాల్ సమత అధ్యక్షత వహించారు. నర్సయ్య మాట్లాడుతూ వార్షిక పరీక్షలపై ఆందోళన చెందకుండా ప్రశాంతంగా రాయాలన్నారు. ప్రణాళికాబద్ధంగా చదివి పరీక్షలు రాస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. అనంతరం విద్యార్థినులకు ఆయన పరీక్షా ప్యాడ్లు, పెన్నులు అందించారు.

విద్యార్థినులకు పరీక్షా ప్యాడ్లు ఇస్తున్న ఏసీపీ

జఫర్‌గఢ్ ఠాణాను సందర్శించిన ఏసీపీ

వర్ధన్నపేట ఏసీపీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన నర్సయ్య జఫర్‌గఢ్ ఠాణాను సందర్శించారు. ఈ సందర్భంగా ఏసీపీకి స్థానిక ఎస్సై మహేందర్, పోలీసు సిబ్బంది పుష్పగుచ్ఛాలను అందించారు. అనంతరం ఠాణాలోని రికార్డులను, క్వార్టర్లను నర్సయ్య పరిశీలించారు. వర్ధన్నపేట సీఐ సూర్యప్రకాశ్, ఏఎస్సైలు వెంకటనారాయణ, రాజమౌళి పాల్గొన్నారు.

తరిగొప్పుల ఠాణా తనిఖీ

తరిగొప్పుల : వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు తరిగొప్పుల పోలీస్‌స్టేషన్‌ను జనగామ ఏసీపీ దామోదర్‌రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. ఠాణాలోని రికార్డులు, కేసుల వివరాలు తెలుసుకున్నారు. రౌడీషీటర్ల బైండోవర్లు, కౌన్సెలింగ్ అంశాలపై ఎస్సై శ్వేతని అడిగి తెలుసుకున్నారు. పోలీసు సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. సీఐ సాయిరామణ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : సీఐ

మాట్లాడుతున్న సీఐ మహేందర్‌రెడ్డి

పాలకుర్తి రూరల్, ఫిబ్రవరి 16: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని సీఐ గట్ల మహేందర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో వ్యాపారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే జరిమానాలు విధిస్తామన్నారు. ఎస్సై మోడెం సాయి ప్రసన్నకుమార్, లింగారెడ్డి, ఎండీ యాకూబ్‌హుస్సేన్, కానిస్టేబుల్స్ రవీందర్, యాకాంబ్రం, కుమారస్వామి, భాస్కర్, రాజుకుమార్, యాకయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

REAL ESTATE

PLOT FOR SALE

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు 2 వేలకు 1గజం భూమి, యాదగిరిగుట్ట దగ్గర @ ఆలేరు, జీడికల్లు రామాలయ, ప్రసిద్ధ శివాలయం దగ్గర్లో, స్పాట్ రిజి. 100% వాస్తు. Cont: 9030769178. NTW-00

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720. NT-313892

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-319440

CHANGE OF NAME

★I, VEERAIAH BOLLIKONDA (Old Name), S/o. BOLLIKONDA GANGAIAH, R/o. H.No. 2-8-294/A, Raghavendra Nagar, Phase-II, NGO's Colony, Waddepally, Hanumakonda Dist., T.S., I have changed my name as VEERENDAR BOLLIKONDA (New name), S/o. BOLLIKONDA GANGAIAH, as per Aadhar Card. NTW-00

CHANGE OF NAME

★MALAY MAHESH, S/o. Ramaliingaiah, R/o. 2-5-90, Near Railway Station, Mahabubabad-506 101. Changed My Name as MALE MAHESH. NT-96594

★PASUPPULETI NAVEEN KUMAR, S/o. Yadhagiri, R/o. 4-4-83, Sai Mandir Road, Mahabubabad- 506101. Changed My Name as PASUPULETI NAVEEN KUMAR. NT-96594

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

జనగామలోని రైల్వేస్టేషన్ నుంచి ర్యాలీగా వస్తున్న కార్మిక సంఘాల నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్‌లో నిర్వహించిన ర్యాలీలో కార్మిక సంఘాల నాయకులు

దేవరుప్పులలో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకుడు తిరుపతిరెడ్డి

మోదీ విధానాలపై నిరసనల వెల్లువ

- కేంద్రప్రభుత్వ వైఖరిపై రైతులు, కార్మికుల ఆందోళన
- జిల్లాలో సార్వత్రిక సమ్మె విజయవంతం

పాలకుర్తిలో మానవహారం నిర్వహిస్తున్న రైతులు, కార్మికులు

జనగామ, ఫిబ్రవరి 16 (నమస్తే తెలంగాణ) : దేశంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ పదేళ్ల పాలనలో అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం నిర్వహించిన సార్వత్రిక సమ్మె విజయవంతమైంది. ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా బంద్ నిర్వహించారు. సీఐటీయూ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి రాగల్ల అంజయ్య, నాయకులు గంగరబోయిన మల్లేశ్‌రాజ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు మేలు చేసే కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్‌లు తెచ్చిన కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటితో యావత్ కార్మిక వర్గానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. అందుకే వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ రంగంలో వినియోగిస్తున్న ఇనుము ఇతర ముడిసరుకులపై ధరలు తగ్గించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికుడు ప్రమాదవశాత్తు చనిపోతే రూ.10లక్షలు ఇవ్వాలని, సహజ మరణానికి రూ.5లక్షలు, పెళ్లికానుకగా రూ.లక్ష, ప్రసూతి కానుకగా రూ.లక్ష ఇవ్వాలని వారు కోరారు. అసెంబ్లీలో ప్రకటించిన ప్రకారంగా భవన నిర్మాణ కార్మికులకు పథకాలు ప్రకటించాలని, దేశంలో పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు యాదగిరి, కుమార్, సైదులు, శంకర్, మల్లేశ్, పుష్ప, లక్ష్మి, వెంకటమ్మ, నరేశ్, సందీప్ పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ రైతు, కార్మికవ్యతిరేక విధానాలను నిరసిస్తూ స్టేషన్‌ఘన్‌పూర్‌లో నిర్వహించిన సార్వత్రిక సమ్మె, బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ నుంచి బస్టాండు వరకు వివిధ రంగాల కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొడెపాక యాకయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మత్స్యకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మునిగల రమేశ్, గొర్రె లకాపరుల సంఘం జిల్లా కార్యదర్శి సాదుల రమేశ్ మాట్లాడారు. బీజేపీ పాలనలో రైతులు, కార్మికులు, నిరుద్యోగుల సమస్యలు మరింతగా పెరిగాయన్నారు. పెట్రోల్, డీజిల్‌తోపాటు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయని తెలిపారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని, రైతుల పంట రుణాలను రుణమాఫీ చేయాలని, విద్యుత్ సవరణ చట్టం రద్దు చేయాలని, ప్రతి వ్యక్తికి ఏడాదిలో 200 పని రోజులు కల్పిస్తూ, రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీపీ యూనియన్ నాయకులు గుర్రం లాజర్, బోసు రాజు, కుంభం రాజు, వేణు, రైతు సంఘం జిల్లా కార్యదర్శులు వడ్లకొండ సుధాకర్, పోలాసు కిష్టయ్య, కల్లుగీత కార్మిక సంఘం మండల కార్యదర్శి సట్ల రాజ, సీఐటీయూ మండల కార్యదర్శి యాతం సమ్మన్న, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు గుర్రం వెంకటనర్సు, బూశెట్టి రాంబాబు, స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూరు ఆటో యూనియన్ల అధ్యక్షులు జీ మధు, ఎడ్ల ఎల్లయ్య, కేపీఎస్ మండల అధ్యక్షుడు చిలుముల భాస్కర్, పశుమిత్రలు స్వప్న, జ్యోత్స్న పాల్గొన్నారు.

దేవరుప్పలలో..

దేవరుప్పుల : రైతు సంఘం జిల్లా నాయకుడు బిళ్ల తిరుపతిరెడ్డి, ఏఐటీయూసీ నాయకుల నేతృత్వంలో దేవరుప్పులలో బంద్ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా వారు నినాదాలు చేశారు. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోదీ అనుసరిస్తున్న రైతు, కార్మిక, వ్యతిరేక విధానాలను ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య, బెజగం ఎల్లయ్య, ఏఐటీయూసీ మండల కార్యదర్శి గొడిశాల శ్రీనివాస్, నాయకులు ఎల్లయ్య, పరశురాములు, చెన్నయ్య పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : రైతులు, కార్మికుల హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సింగారపు రమేశ్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మాచర్ల సారయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయా సంఘాల నేతృత్వంలో ర్యాలీ నిర్వహించారు. వామపక్షాల పోరాటంతో వచ్చిన ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రధాని మోదీ విధానాలపై పోరాడాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సోమసత్యం, బత్తిని వెంకన్న, మదార్, రామచంద్రం, ముంతల యాకన్న, రమేశ్, రాజు, భిక్షపతి, సంపత్, రెడ్‌ప్లాగ్ జిల్లా నాయకుడు మాన్యపు భుజేందర్ పాల్గొన్నారు.

మధ్యప్రదేశ్ సీఎంను కలిసిన
వాస్విక్ ఫౌండేషన్ సభ్యులు

సీఎంతో నరేశ్‌కుమార్

బచ్చన్నపేట, ఫిబ్రవరి 16: మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్‌ను వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడికొండ నరేశ్ కుమార్ శుక్రవారం హైదరాబాద్‌లో కలిశారు. ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను వివరించగా సీఎం అభినందించారు. ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రశాంతంగా పరీక్షలు రాయాలి : కలెక్టర్ శివలింగయ్య

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ శివలింగయ్య

జనగామ రూరల్, ఫిబ్రవరి16: మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల, ధర్మకంచలోని పీహెచ్ సీని తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ పాఠశాలలో సిలబస్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు బోధించాలని టీచర్లుకు సూచించారు. ప్రతి సబ్జెక్టులోని అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పీహెచ్‌సీలోని రికార్డులను పరిశీలించి పేషెంట్లకు ఇబ్బంది లేకుండా వైద్య సిబ్బంది విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. డాక్టర్లు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలని ఆయన సూచించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందికి మెమోలు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో శ్రీదేవి, డీఈవో రాము, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి'

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 16 : ఆర్ఎస్ఎస్, బీజేపీ, బజరంగ్‌దళ్ కార్యకర్తలు శంకర్‌పల్లి మండలం జన్వాడ చర్చి అవరణలో క్రైస్తవులపై దాడి చేశారని, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు రెవరెండ్ నిర్మల్ జ్యోతిబాబు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మోడల్ కాలనీ చర్చిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైన భారత్‌లో ఇలాంటి ఘటనలు చోటు చేసకోవడం బాధాకరమన్నారు. దాడికి పాల్పడిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రెవరెండ్ ఎం బాలస్వామి, దేవవరం, తిమోతి, తాళ్లపల్లి వెంకటస్వామి, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ ఇన్‌చార్జి మారెపల్లి ప్రసాద్, గుర్రం నవీన్, ఎమ్మార్పీఎస్ నాయకులు మాదారపు విజయ్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు పృథ్వీరాజ్

పృథ్వీరాజ్

రఘునాథపల్లి, ఫిబ్రవరి 16: హ్యాండ్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు మండలంలోని కోమల్లకు చెందిన తాళ్లపల్లి పృథ్వీరాజ్ ఎంపికయ్యాడు. దీనికి సంబంధించిన వివరాలను పీఈటీ సత్రం హరి శుక్రవారం విలేకరులకు తెలిపారు. హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఈనెల 12న నిర్వహించిన సీనియర్ జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పృథ్వీరాజ్ పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని హరి వివరించారు. ఈనెల 17నుంచి 19వ తేదీ వరకు కరీంనగర్‌లోని రేకుర్తిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటాడని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్‌ను గ్రామస్తులు సత్కరించి అభినందించారు.

ఉద్యమ నేత రాములుగౌడ్ మృతి

రాములుగౌడ్ (ఫైల్)

రఘునాథపల్లి, ఫిబ్రవరి 16: సామాజిక సమస్యలపై పోరాడే నాయకుడు, గౌడ కులస్తుల సంక్షేమానికి కృషి చేసిన మండలంలోని ఖిలాషాపూర్‌కు చెందిన వంగ రాములుగౌడ్ (60) గుండె పోటుతో మృతి చెందారు. హైదరాబాద్ ఆదిత్య ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. రాములుగౌడ్ హైదరాబాద్‌లోని తన నివాసంలో ఉండగా శుక్రవారం ఉదయం ఛాతిలో నొప్పి వస్తున్నదని చెప్పడంతో కుటుంబస భ్యులు వెంటనే దవాఖానకు తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి మరణించినట్లు నిర్ధారించారు. మృతుడికి భార్య అనురాధ, కుమార్తె మానస ఉన్నారు. రాములుగౌడ్ మృతితో విషాదం నెలకొంది.

కారు చెట్టుకు ఢీకొని యువకుడి మృతి

సుధీర్ (ఫైల్)

కొడకండ్ల, ఫిబ్రవరి 16 : కారు చెట్టుకు ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన శుక్రవారం మండలంలోని రామవరంలో జరిగింది. స్థానిక ఎస్సై బండి శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. రామవరానికి చెందిన బండారి సుధీర్ (24) కారులో వెళ్తుండగా అదుపు తప్పి మూలమలుపు వద్ద చెట్టుకు ఢీకొంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన సుధీర్‌ను దవాఖానకు తరలిస్తుండగా మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

'నిధులను పక్కదారి పట్టించొద్దు'

చిల్పూరు, ఫిబ్రవరి 16 : మండలంలోని రాజవరం గ్రామానికి జడ్పీ నుంచి మంజూరైన రూ.15 లక్షలను కొందరు నాయకులు, అధికారులు పక్కదారి పట్టిస్తున్నారని ఎంపీటీసీ మారెపల్లి లలితాదేవీశ్యామ్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. దివంగత జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి రాజవరంలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.15లక్షలు కేటాయించారని తెలిపారు. సంపత్‌రెడ్డి అకాల మృతి నేపథ్యంలో కొందరు ఈ నిధులను దారిమళ్లిస్తున్నారని, వీటిని రాజవరంలోనే వినియోగించాలన్నారు.

సారా విక్రయిస్తున్న వారిపై కేసు నమోదు

కొడకండ్ల, ఫిబ్రవరి 16 : సారా తరలిస్తున్న వ్యక్తితోపాటు విక్రయిస్తున్న వారిపై ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేశారు. పాలకుర్తి ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ సంతోష్‌రెడ్డి తెలిపిన ప్రకారం.. మండలంలోని పెద్దబాయి తండా జీపీ పరిధిలోని అమృనాయక్‌తండా వద్ద ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. లక్ష్మక్కపల్లికి చెందిన తండ నారాయణ టీవీఎస్ ఎక్సెల్‌పై 4.5లీటర్ల సారా తరలిస్తుండగా పట్టుకున్నారు. ఇతడు ఇదే తండాలో లునావత్ కలమ్మ, గుండెబోయిన లక్ష్మికి సారా సరఫరా చేస్తున్నాడని సీఐ తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

పాఠశాలలను సందర్శించిన మార్కుల కమిటీ

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 16 : మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఎస్సెస్సీ ఇంటర్నల్ మార్కుల మండల కమిటీ సభ్యులు శుక్రవారం సందర్శించారు. మండల పరిశీలకుడు మంగు జయప్రకాశ్, కమిటీ సభ్యులు పెనుమాటి వెంకటేశ్వర్లు, కాసర్ల రమేశ్ ఆయా పాఠశాలల హెచ్ ఎంలు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. టెన్త్ విద్యార్థుల ఫార్మెటీవ్ అసెస్మెంట్ రికార్డులను వారు పరిశీలించారు. తమ్మడపల్లి(జీ), జఫర్‌గఢ్, హిమ్మత్‌నగర్, తిడుగు పాఠశాలల హెచ్ఎంలు సీతారామయ్య, గణేశ్ రెడ్డి, కుమార్, సదానందం, ప్రిన్సిపాల్స్ సమత, శ్రీకాంత్ పాల్గొన్నారు.

జైన రమేశ్‌కు లయన్స్ లీడర్‌షిప్ అవార్డు

అవార్డు అందుకుంటున్న జైన రమేశ్

జనగామ, ఫిబ్రవరి 16 (నమస్తే తెలంగాణ) : జనగామ పట్టణానికి చెందిన జైన రమేశ్ 2023-24 సంవత్సరానికి లయన్స్ అంతర్జాతీయ లీడర్ షిప్ అవార్డు అందుకున్నారు. సేవా సంస్థ ద్వారా తక్కువ కాలంలో నిర్వహించిన సేవలను గుర్తించి లయన్స్ అంతర్జాతీయ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పట్టి హిల్ ఈ అవార్డు ప్రకటించింది. ఈ మేరకు గురువారం రాత్రి హనుమకొండలో జరిగిన 320ఎఫ్ జిల్లా క్యాబినెట్ సమావేశంలో పూర్వ జిల్లా గవర్నర్ల చేతుల మీదుగా రమేశ్‌కు అవార్డును ప్రదానం చేశారు. లయన్స్ జిల్లా పూర్వ గవర్నర్ కన్నా పరశురాములు, కాసం అంజయ్య, జిల్లా గవర్నర్ ఎన్ వెంకటేశ్వర్‌రావు, ముచ్చా రాజిరెడ్డి మాట్లాడుతూ రమేశ్‌కు అవార్డు లభించడం ఆనందకరమన్నారు. కార్యక్రమంలో రీజియన్ చైర్మన్లు రాపాక విజయ్, కే రాజశేఖర్‌రెడ్డి, జిల్లా మార్కెటింగ్ చైర్మన్ కృష్ణ జీవన్‌బజాజ్, లియో చైర్మన్ గంగిశెట్టి ప్రమోద్, జిల్లా అడ్మినిస్ట్రేటర్ చంద్రగిరి ప్రసాద్, లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ అధ్యక్షుడు డాక్టర్ మాచర్ల భిక్షపతి పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను చెల్లించాలి : జడ్పీ సీఈవో

చిల్పూరు,ఫిబ్రవరి 16 : మండలంలోని మల్కాపూర్‌తోపాటు పలు గ్రామాల్లో ఎస్‌బీఎం పెండింగ్ బిల్లులను రెండు రోజుల్లో లబ్ధిదారులకు చెల్లించాలని జడ్పీ సీఈవో అనిల్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన ఆయా గ్రామాల్లో పర్యటించి అధికారులతో మాట్లాడారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా గ్రామాల వారీగా లబ్ధిదారుల వివరాలు పరిశీలించి బిల్లుల చెల్లింపు అనంతరం అప్‌లోడ్ చేయాలని ఆయన కోరారు. ఎంపీడీవో శంకర్, ఎంపీవో మధుసూదన్, కార్యదర్శి మధుసూదన్, మేట్ మల్లేశ్ పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడుపొద్దు

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 16 : మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ ముస్క రాజు అన్నారు. శుక్రవారం స్థానిక రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ మేడారంతో పాటు వివిధ గ్రామాల్లో సమ్మక్క జాతర ఉన్నందున జాతరకు వెళ్లే వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్‌తోపాటు ధృవీకరణ పత్రాలుండాలన్నారు.

స్వయంపాలన దినోత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

కళ్లెం హైస్కూల్‌లో స్వయంపాలన

లింగాలఘనపురం, ఫిబ్రవరి 16 : మండలంలోని కళ్లెం హైస్కూల్‌లో శుక్రవారం స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. డీఈవోగా ఈ శివకుమార్, ఎంఈవోగా ఎన్ అరవింద్, హెచ్ఎంగా బోయిని నవ్య, ఉపాధ్యాయులుగా జీ శృతి, ఎండీ ఆలియా, ఈ మహేశ్వరి, ఐశ్వర్య, ప్రణయ్, సాత్విక్, సాయి, కిరణ్, అటెండర్లుగా ప్రవీణ్, రాజ్‌కుమార్ వ్యవహరించారు. హెచ్ఎం పాశికంటి యాదగిరి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నూతనోత్సాహాన్ని నింపుతాయన్నారు.

ఎస్సైని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

దేవరుప్పుల, ఫిబ్రవరి 16: దేవరుప్పుల ఎస్సైగా చెన్నకేశవులు బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు కలిసి సన్మానించారు. బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు ఎస్సైని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలకుంట్ల యాదగిరి, ఏరువ రఫేల్‌రెడ్డి, శీల తిరుమలేశ్, సీతారాంప